# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లొయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906,తేది.17-09-2001 )
తెలంగాణ సర్కిల్ బ్రాంచ్,
డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500 027. సెల్. 9440064440

తేది.10-07-2023

సర్క్యులర్ నెం.22/2023

**డియర్ కామ్రేడ్స్,**

ఆల్ యూనియన్స్ / అసోసియేషన్స్ ల పిలుపు మేరకు తేది. 01-06-2023 న మానవ హారము, తేది. 14-06-2023 న గౌ॥ గవర్నర్ గారికి మెమోరాండము సర్పించే కార్యక్రమాలు పూర్తి అయినవి. కానీ మన సర్కిల్‌లో మన భారత గౌ॥ రాష్ట్రపతి గారి కార్యక్రమము ఉన్నందున మెమోరాదం సమర్పించుటకు అనుమతి లభించలేదు. కావున దానిని ఆన్‌లైన్ లో గవర్నర్ ఆఫీసుకు పంపించడము జరిగింది. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న వారందరికి సర్కిల్ యూనియన్ విప్లవాభివందనములు తెలియచేస్తుంది. అదే విధంగా తేది. 07-07-2023 న ఛలో ఢిల్లీ కార్యక్రమములో అన్ని సర్కిల్‌ల నుండి 800 లకు పైగా కామ్రేడులు హాజరైనారు. ఇచ్చట గూడా పర్మిషన్ లేనందున ర్యాలీని ధర్నాగా మార్పు చేసి జంతర్ మంతర్‌లో సమావేశము జరుపుటము జరిగింది. మన రాష్ట్రం నుండి 9 మంది కామ్రేడ్‌లు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. వారికి ధన్యవాదములు. దీనిలో ఎన్.ఎఫ్.టి.ఇ., బి.ఎస్.ఎన్.ఎల్.ఇ.యు., ఎల్.పి.ఎఫ్, బి.ఎం.ఎస్. ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ముఖ్య వక్తలుగా కా॥ అమర్‌జీత్ కౌర్ ఎ.ఐ.టి.యు.సి., కా॥ తపన్ సేన్ సి.ఐ.టి.యుల ప్రధాన కార్యదర్శులు ఈ సమావేశములో ప్రసంగించారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత సమావేశము ముగిసింది. **<u>3వ వేజ్ రివిజన్ సాధించే వరకు పోరాటం చేయాలని అందరు నాయకులు సూచించారు.</u>**

2. తేది. 06-06-2023 న 6వ సర్కిల్ కౌన్సిల్ సమావేశము శ్రీ చాగంటి శ్రీనివాస్ సి.జి.ఎం. గారి అధ్యక్షతన జరిగింది. 5వ కౌన్సిల్ సమావేశము జరుగలేదు. కానీ దానిలోని సమస్యలు చర్చించటానికి సి.జి.ఎం. గారు ఒప్పుకున్నారు. ముఖ్యంగా సోప్ & టవల్స్ ఇచ్చుటలో నున్న అడ్డంకులను తొలగినా, టవల్స్‌కు సంబంధించిన డబ్బును ఎవరికి వారే ఇ.ఆర్.పి.లో క్లైమ్ చేయాలంటున్నారు. ఉద్యోగుల సర్వీసు బుక్‌లు వెరిఫై చేయించటానికి ఒప్పుకున్నారు. టి.ఎస్.ఎం. వచ్చిన వారి వివరాలు సర్వీస్ బుక్‌లో చేర్చడానికి ఒప్పుకున్నారు. టి.టి., జె.ఇ. ఖాళీలను గూర్చి రిప్యూ చేయటానికి ఒప్పుకున్నారు. సర్కిల్ ఆఫీసు 2018లో ఇచ్చిన ట్రాన్స్‌ఫర్ పాలసీని అమలు చేయాలని కోరగా సి.జి.ఎం. గారు స్పందించి అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విధంగా సమస్యలపై ఒక అవగాహన వచ్చింది. జిల్లాలలో కూడా కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. కానీ కొన్ని న్యాయమైన సమస్యలపై మేనేజ్‌మెంట్ ఇచ్చిన జవాబు అందరిని ఇబ్బందికి గురి వేసింది. ఇది మంచి పరిణామము కాదు బాధ్యత లేకుండా సమాధానాలు ఇవ్వగూడదని కోరటము జరిగింది. ఏది ఏమైనా మంచి జరుగగలదని ఆశిద్దాము.

3. తేది. 15-06-2023న హైదరాబాద్ జిల్లా వారు తాండూరులో ఒక బ్రాంచ్‌ని ఏర్పాటు చేసారు. వారికి శుభాభినందనములు.

4. లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌పై ఉన్న ఇన్‌కంటాక్స్ సీలింగ్‌ను రూ. 3 లక్షల నుండి రూ. 25 లక్షల వరకు పెంచారు. ఈ ఆర్డరు తేది. 01-04-2023 నుండి వర్తిస్తుంది. ఇది ఎవరికి లాభమో అర్థమైందని అనుకుంటాను.

5. తేది. 01-07-2023 నుండి ఐ.డి.ఎ. 3.3% పెరిగింది అంటే 202.3% + 3.3% = 205.6% తేది. 01-07-2023 నుండి వస్తుంది. దీనిపై డి.పి.ఇ. ఉత్తర్వులు కూడా ఇచ్చింది.

6. ఆందోళన కార్యక్రమము.

తేది. 01-07-2023న సర్కిల్ యూనియన్ ఆందోళన కార్యక్రమం గూర్చి సి.జి.ఎం. గారికి నోటీసు ఇచ్చింది. దీనికి కారణం ముఖ్యంగా 2018లో ట్రాన్స్‌ఫర్ పాలసీ గూర్చి జిల్లాలలో ట్రాన్స్‌ఫర్లు ఇచ్చుటలో అవకతవకలు లేకుండా వుండాలని అప్పటి సి.జి.ఎం.టి. గారు రెండు గుర్తింపు యూనియన్లతో చర్చలు జరిపి కొన్ని మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ ఉత్తర్వు ఇప్పటి వరకు అమల్లో వున్నది. ఎందుకంటే దానిలో మార్పులు కానీ, చేర్పులు కానీ చేయలేదు. మరియు ఆర్డర్‌ను కూడా రద్దు చేయలేదు.

ఈ విషయాన్ని తేది. 06-06-2023న ఆర్.జె.సి.ఎం.లో సి.జి.ఎం. గారికి తెలుపుతూ దానిని బి.ఎ/ఒ.ఎ. లలో అమలు చేయాలని కోరాము. దానికి వారు సానుకూలంగా స్పందించారు.

కానీ ఈ మధ్యలో మన రాష్ట్రంలో పై అధికారులందరు కొత్తవారు వచ్చారు (సి.జి.ఎం.,పి.జి.ఎం.(హెచ్.ఆర్) మరియు బి.ఎల జి.ఎం.లు). కానీ క్రింది అధికారులంతా పాతవారే అని గమనించాలి.

2018లో ఇచ్చిన ఉత్తర్వులకు భిన్నంగా, సంగారెడ్డి మరియు వరంగల్ జి.ఎం.గార్లు ఒక కొత్త పద్ధతిని మొదలు పెట్టారు. వారు ఎ.టి.టి., టి.టి., జె.ఇ.లందరినీ కలిపి జాయింట్‌గా ఆప్షన్లు అడిగారు అది సరికాదని జిల్లా కార్యదర్శులు వారి జి.ఎం.లకు చెప్పినా వినడము లేదు.

1. సంగారెడ్డి బి.ఎ.లో పటాన్‌చెర్వులో ఒక ఎ.టి.టి. గారికి 2021లో నర్సాపూర్‌కు ట్రాన్స్‌ఫర్ ఇచ్చారు. అది సరికాదని జిల్లా కార్యదర్శి జి.ఎం. గారికి చెప్పుచూ ఉత్తరం కూడా వ్రాశారు. అక్కడ ఉన్న జి.ఎం. గారు ఆ ట్రాన్స్‌ఫర్‌ను నిలుపుదల చేయలేదు, రద్దు కూడా చేయలేదు. కావున ఆ ఎ.టి.టి. గారు 2021 నుండి పటాన్‌చెర్వులోనే పనిచేస్తున్నారు. కానీ ఈ మధ్య కొత్తగా వచ్చిన జి.ఎం. గారు ఏమీ ఆలోచించకుండా ఆ ఎ.టి.టి.ని నారాయణ్‌ఖేడ్‌కు ట్రాన్స్‌ఫర్ చేసారు. ఇది సరికాదని జిల్లా, సర్కిల్ యూనియన్లు సంబంధిత అధికారులకు తెలియజేస్తూ, ఉత్తరాలు వ్రాయడం జరిగింది.

2. ఇక వరంగల్‌లో ఖాళీలకు ఆప్షన్లు అడుగగా లాంగ్ స్టాండింగ్‌లో వున్న ఒక టి.టి.గారు ముందుగానే ఆప్షన్ ఇచ్చారు. కానీ అచ్చట జి.ఎం. ఆఫీసు వారు సీనియర్ అడిగిన ప్లేస్‌ను జూనియర్‌కు ఇచ్చి సీనియర్‌ను ఏటూరు నాగారంకు ట్రాన్స్‌ఫర్ ఇచ్చారు. ఇది సరికాదని వివరాలతో సహా జి.ఎం./సి.జి.ఎం. గార్లకు చెప్పడం జరిగింది. ఉత్తరాలు కూడా వ్రాయడం జరిగింది. ఒక దశలో కొత్తగా వచ్చిన జి.ఎం.గారు దానిని సరి చేయాలని డి.జి.ఎం.(ఎ) గారికి చెప్పితే నేను చేయను అని అంటూ రెచ్చగొట్టె మాటలు అనడం దురదృష్టకరం. ఈ విషయాన్ని సర్కిల్ అధికారులకు ఉదాహరణలతో చూపించాము. నెల రోజుల నుండి ఎన్ని మార్లు చర్చించిన అధికారులలో చలనము లేదు. ఇది విచారకరము.

మనము మనకు ఫేవర్ చేయమన లేదు. ట్రాన్స్‌ఫర్ పాలసీలో ఏముందో అది అమలు చేయాలని కోరాము. దానిపై స్పందన కరువైనందుననే ఆందోళన కార్యక్రమానికి పూనుకున్నాము, ఇది వాస్తవము. ముఖ్యంగా అధికారులకు నాన్ ఎగ్జిక్యూటీవ్ క్యాడర్ల వారంటే చిన్న చూపు చూపిస్తున్నారనిపిస్తుంది. ఇది మంచి పరిణామం కాదని గుర్తించాలి. నాన్ ఎగ్జిక్యూటీవ్‌లే లేకుంటే బి.ఎస్.ఎన్.ఎల్. ఇలా వుండేదా,ఎవరు ఆలోచిస్తున్నారు? ఎంతసేవు తమ పెత్తనం వుండాలని క్రింది స్థాయి ఉద్యోగులను చులకనగా చూసే విధానము కొందరు అధికారులు మానుకోవాలి. లేనిచో పరిణామాలు విపరీతంగా వుంటాయని చరిత్ర చెప్పింది. స్వీపింగ్ నుండి మొదలు పెడితే బి.ఎస్.ఎన్.ఎల్.కు రెవెన్యూ చేకూర్చడములో నాన్ ఎగ్జిక్యూటీవ్‌ల పాత్ర గుర్తిస్తే మంచిది. ఈ మధ్యలో సూపర్‌వైజరీ స్టాఫ్ ఎక్కువైనారు, వి.ఆర్.ఎస్. తర్వాత పనిచేసే వారు తగ్గారు. దానికి బాధ్యులెవరు? అధికారులకు అటెండెన్స్‌పై వున్న శ్రద్ధ సమస్యల పరిష్కరించడంలో లేదనిపిస్తుంది. మరి కొందరు అటెండెన్స్‌ను ఎలా వాడుకుంటున్నారో అందరికి తెలుసు. కానీ ఒక గ్రూప్ డి ఉద్యోగి 5, 10 నిమిషాలు ఆలస్యమైతే, కొందరు అధికారులు తమ ప్రతాపాలను చూపిస్తున్నారు. ఎప్పుడు సమావేశాలని కాలంగడిపే కొందరు అధికారులు వాస్తవాలు గ్రహించాలి. సంస్థను కాపాడుటకు సమస్యలు, పరిష్కరించడానికి శ్రద్ధ చూపక పోతే మంచి జరగదు.

ఒక వైపు థర్డ్‌వేజ్ రివిజన్ జరుగుట లేదని బాధపడుతుంటే లేని మసస్యలను సృష్టించి అశాంతిని తేవడము కంపెనీకి మంచిది కాదని అభిప్రాయము. అందరు కలిసి పనిచేస్తేనే కంపెనీకి మంచి జరుగుతుంది. మిగిలిన ఉద్యోగులు బాధలో లేకుండా వుంటారని గుర్తించాలి.

(ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.

ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి - లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.